Sub: తెలుగు Class - VII Read & write (5 times)

# May Month work sheet.

I. పురుషములు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ: పురుషములు మూడు రకాలు అవి:

1) ప్రథమ పురుష 2) మధ్యమ పురుష

3) ఉత్తమ పురుష

ప్ర. i) ప్రథమ పురుష అనగానేమి? ఉదాహరణలిమ్ము

జ: ఎదుటి వారిని, ఇక్కడ లేని వారిని గురించి మాట్లాడునప్పుడు వాటిని సూచించు నవి ప్రథమ పురుష పదాలు అంటారు.

ఉదా: వాడు, ఆమె, అవి, అది మొదలైనవి.

ii) ప్ర: మధ్యమ పురుష అనగానేమి? ఉదాహరణలిమ్ము

జ: మన ముందర ఉన్న వ్యక్తి గురించి కాని వస్తువుల గురించి కాని తెలుపునది మధ్యమ పురుష అంటారు. ఉదా:- నీవు, మీరు ఇవి మొదలైనవి.

iii) ప్ర: ఉత్తమ పురుష అనగానేమి? ఉదాహరణలిమ్ము

జ: తనను గురించి తను మాట్లాడునది అంటే తనను గురించి తెలియజేయునది "ఉత్తమ పురుష"
ఉదా:- నేను, మేము.

Scanned with CamScanner

Read & write 5 times

III కాలములు class-VII

1ప్ర: కాలములు ఎన్ని రకాలు అవి ఏవి?

జ: కాలములు మూడు రకాలు (3) అవి.

i) భూతకాలము. ii) వర్తమానకాలము
iii) భవిష్యత్కాలము.

2) ప్ర: భూతకాలము అనగానేమి? ఉదాహరణలు

జ: జరిగిపోయిన పనిని తెలియ జేయునది "భూత కాలము.
ఉదా:- రాముడు చదివెను
సీత చదివెను.

3ప్ర: వర్తమాన కాలము అనగానేమి?
ఉదాహరణ లేమిటి?

జ: జరుగుచున్న పనిని తెలియజేయునది
"వర్తమాన కాలము. ఉదా:- రాము చదువుచున్నాడు.
సీత చదువుచున్నది.

4ప్ర: భవిష్యత్కాలము అనగానేమి?
ఉదాహరణ లేమిటి?

జ: జరుగబోవు పనిని తెలియజేయునది
"భవిష్యత్కాలము అంటారు
ఉదా:- రాము చదువగలడు.
సీత చదువగలదు

Scanned with CamScanner

Class-VII: Read & write 5 times.

## III. విభక్తి ప్రత్యయములు.

1ప్ర: విభక్తి ప్రత్యయములు అంటే ఏమిటి?

జ: విభాగం అనే అర్థం గలది విభక్తి.

విభక్తులుగా వాడబడు పదములను మరియు అక్షరములను "విభక్తి ప్రత్యయములు" అని అంటారు. ఇవి పదాల మధ్య సంబంధాన్ని తెలుపుచున్నవి.

2ప్ర: విభక్తి ప్రత్యయములు ఎన్ని రకాలు అవి ఏవి?

జ: విభక్తి ప్రత్యయములు ఎనిమిది (8) రకాలు

అవి:

| | విభక్తి | | ప్రత్యయాలు |
|---|---|---|---|
| 1. | ప్రథమా విభక్తి | ↔ | డు, ము, వు, లు. |
| 2. | ద్వితీయా విభక్తి | ↔ | నిన్, మున్, లన్. |
| 3. | తృతీయా విభక్తి | ↔ | చేతన్, చేన్, తోడన్, తోన్. |
| 4. | చతుర్థీ విభక్తి | ↔ | కొఱకున్, కై. |
| 5. | పంచమీ విభక్తి | ↔ | వలనన్, కంటెన్, పట్టి. |
| 6. | షష్ఠీ విభక్తి | ↔ | కిన్, యొక్క, లోన్, లోపలన్. |
| 7. | సప్తమీ విభక్తి | ↔ | అందున్, నన్. |
| 8. | సంబోధన ప్రథమా విభక్తి | ↔ | ఓ, ఓయీ, ఓరీ, ఓసీ. |

Scanned with CamScanner